

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## శ్రీసీతారామచంద్రుల కళ్యాణం

**సిద్దిపేట రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:**
లోకకళ్యాణార్థం సిద్దిపేట పట్టణంలో శ్రీసీతారామచంద్రుల కళ్యాణం జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో శివకాంప్లెక్స్, సుభాష్‌రోడ్డు దుకాణసముదాయాల ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణచేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఉత్సవకమిటీ నాయకులు లక్ష్మీనాథంలు మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగి రెండు ఏళ్లు నిండిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణం నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సీతారాముల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

**-సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్**

**గజ్వేల్, జనవరి 22, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, అతివేగాన్ని నియంత్రించుకోవడం వంటి అంశాలపై అవగాహనకలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకూడదని వివరించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి నరసింహులు, సిఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళి, వైస్‌ప్రిన్సిపాల్ కమల క్రిస్టియాన, ఉమారాణి, ఎంఎం.లక్ష్మి, సుజాత, సౌజన్య, అధ్యాపక బృందం, స్థానిక పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**-కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి బండి సంజయ్**



కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన శంకర్‌బాబు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుస్నాబాద్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ ధీమా వ్యక్తంచేశారు. కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆయనను బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే హుస్నాబాద్ మున్సిపల్‌ను ఈసారి బిజెపి కైవసం చేసుకోవడం తప్పదన్నారు. ప్రజల ఆలోచనలు, ఆశీర్వాదం, నమ్మకం బిజెపిపైనే ఉన్నాయని చెప్పారు. హుస్నాబాద్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కష్టపడి పనిచేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం

**-అడిషనల్ కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ రఘునందన్‌రావు**




సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పాండు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:**
యువత మత్తుపదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంగారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్‌రావు, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ జిల్లాస్థాయి కమిటీసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలను రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్‌స్టాండ్లు, డ్రగ్స్‌వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టినిఘా ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అన్నిశాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్‌రావు మాట్లాడుతూ, ముఖ్యంగా విద్యాసంస్థల్లో సూక్ష్మనిఘాతో పటిష్ఠ చర్యలు తీసుకుని విద్యార్థులు డ్రగ్స్‌బారిన పడకుండా చూడాలని తెలిపారు. గంజాయి సాగుచేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సిన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డిడబ్ల్యువో, డిసిహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారంతో కలకలం

### భయాందోళనలో గ్రామస్థులు



గజగట్లపల్లిలో చిరుత పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు

**మెదక్ జిల్లా, జనవరి 22, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి అడవి శివారులో చిరుతపులి సంచరిస్తుండటంతో రైతులు, గ్రామస్థులు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. గురువారం అడవి శివారులోని వ్యవసాయ పొలానికి రైతు సురేష్ వెళ్లగా పొలంగట్టుపై చిరుతపులి అడుగులు కనిపించడంతో వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బీట్ అధికారి ప్రశాంత్ అడుగులను పరిశీలించి చిరుతపులి పాదముద్రలే అని గుర్తించారు. చిరుతపులితోపాటు దానిపిల్లలు కూడా సంచారిస్తున్నాయని తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా అడవిలోకి వెళ్లకూడదని, పశువులను పొలాలవద్ద ఉంచకూడదని సూచించారు. అడవి విస్తరించి ఉన్న గజగట్లపల్లి, కొండాపూర్, శాలిపేట, ఖాజాపూర్‌లలో చిరుతసంచారం ఉందన్నారు. సాధారణంగా చిరుతపులులు ఉదయం, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు ఆహారం కోసం వేటాడుతాయని, ఆ సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిరుతపులి సంచరించడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు చిరుతను పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. చిరుత సంచారం గమనిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు వారికి సూచించారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**గజ్వేల్, జనవరి 22, ప్రభాతవార్త:**
బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ చేరుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదప్రజలు ఆదరిస్తున్నారని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రానున్న ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని, 4వ వార్డులో బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు. వార్డు సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు గోపాల్ తదితరులు ఉన్నారు.

# మెనూ పాటించని వారిపై కఠిన చర్యలు

**-సిబ్బందిపై మండిపడ్డ కలెక్టర్ హైమావతి**



లకుడారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త:**
పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండించడంలో మెనూ పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. గురువారం కుకునూరుపల్లి మండలపరిధిలోని లకుడారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆమె ఆకస్మికంగా తనిఖీచేసారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈసందర్భంగా టమాటాపప్పు, మరిగించిన చారును పరిశీలించి వంటచేసే సిబ్బందిపై అసహనం వ్యక్తంచేశారు. వంటలో నిర్లక్ష్యం వహించినందుకు, మెనూ పాటించనందుకు చర్యలు తీసుకోవాలని డిఈఒ శ్రీనివాస్‌రెడ్డిని ఆమె ఫోన్‌లో ఆదేశించారు. చదువు ఎలా చెపుతున్నారు? ఆహారం ఎలా ఉంటుంది? అని పదవ తరగతి విద్యార్థుల దగ్గరికి వెళ్ళి ఆరాతీసారు. విద్యార్థులను తెలుగుకు సంబంధించిన కొన్ని ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. పద్యాల బావాలను, రచయితల జీవిత చరిత్రలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పద్యాలు రాయడం, చదవడం నేర్చుకోవాలన్నారు. పదవ తరగతి చదువులో మొదటి మెట్టని, సమయం వృథా చేయకుండా చదువుకొని మంచి ఫలితాలను పొందాలని సూచించారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...**
కుకునూరుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను సమీక్షించారు. ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతున్నందుకు ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరగా 100 శాతం ఎలక్టోరల్ మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని వార్డుల వారీగా జిపిఒలు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఒలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్‌లలో బిఎల్‌ఒల పనితీరును తహసీల్దార్‌లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి తనిఖీలు వేగవంతం చేయాలన్నారు. ప్రతిరోజు చేసిన మ్యాపింగ్ వివరాలను, కంప్యూటర్‌లో అప్లోడ్‌చేసే ప్రక్రియను కలెక్టర్ హైమావతి పరిశీలించారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం**
**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**




సర్పంచులతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇన్చార్జి డిపిఓ జానకిరెడ్డి, తదితరులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:**
గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖి మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం-2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి, డిఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మెదక్ జిల్లా సాకారం

**-మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

**మెదక్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:**
దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధిపథంలో నడిపించింది కెసిఆర్ ఐతే. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్‌ను ఆగంచేస్తున్న ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. గురువారం మెదక్‌జిల్లా కేంద్రంలోని సాయిబాలాజీ గార్డెన్లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ పార్టీ ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కెసిఆర్ మాట ఇచ్చి, మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారని అన్నారు.

ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్‌లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన మంజీరాజలాలు అందించాం. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా..ఇవన్నీ బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని గుర్తుచేశారు. మెదక్‌కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగులైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీవాగుపై చెక్ డ్యాములు కట్టింది కెసిఆర్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధికోసం చేసిన ఒక్కపనిని చూపించగలరా? కాంగ్రెస్‌పాలన మెదక్‌ను అధ్వాన్నంగా మార్చిందని ఆరోపించారు. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసంచేశారు. ఇమామ్, మోజంలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు.

కెసిఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్‌రెడ్డి కేవలం ఓట్లకోసమే ఇస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్‌చేస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నారని, నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా అని ప్రశ్నించారు. కెటిఆర్ ఒకవైపు గట్టిగానిలదీస్తున్నారు. మరోవైపు నేనూ నిలదీస్తున్నా. సమాధానాలు లేక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిట్ నోటీసులు పంపిస్తుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఫారుక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పీఠం గులాబీదే

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 22, ప్రభాతవార్త:**
గజ్వేల్ గడ్డ కెసిఆర్ అడ్డా అని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శోభాగార్డెన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డితోకలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పీఠాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా గజ్వేల్‌కు ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదన్నారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే మున్సిపల్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, ఊడెం కృష్ణారెడ్డి, బొగ్గుల సురేష్, మర్కంటి కనకయ్య, మన్నె వెంకటేష్, అత్తెల్లి శ్రీనివాస్, ఎన్‌సి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి యువకుడి ఆత్మహత్య

**ధూళిమిట్ట, జనవరి 22, ప్రభాతవార్త:**
ఆర్థిక ఇబ్బందులతో పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రెడ్యానాయక్‌తండాలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని దుబ్బతండా గ్రామ పంచాయతీ రెడ్యానాయక్ తండాకు చెందిన జాటోతు శ్రీకాంత్(23) తొమ్మిది నెలల క్రితం ఫైనాన్స్‌లో కారు కొని నడుపుకుంటున్నాడు. కిరాయిలు లేక కిస్తీలు కట్టలేక మనస్థాపానికి గురై కూటిగల చర్చి సమీపంలో బుధవారం సాయంత్రం గడ్డి మందు తాగడంతో కుటుంబసభ్యులు హన్మకొండలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో చనిపోయడాడని తెలిపారు. మృతుడితండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దొంగ అరెస్టు.. 11 తులాల బంగారం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డిఎస్‌పి, సిఐ




దొంగతనం వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి, సిఐల దృశ్యం

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో దొంగతనానికి పాల్పడుతున్న దొంగను పోలీసులు గురువారం అరెస్టుచేసి దొంగతనం చేసిన 11 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి సైదానాయక్, పట్టణ సిఐ శివ లింగంలు మాట్లాడుతూ అల్గోల్ బైపాస్‌రోడ్డులోని మైఫిల్ హోటల్ వద్ద ఎస్‌ఐ కె.వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీచేస్తుండగా అటుగా అనుమానాస్పదంగా వచ్చి, పోలీసులను గమనించి, పరారవుతుండగా, పట్టుకుని విచారించగా, పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (18)గా గుర్తించామని, పగటిపూట పట్టణంలో సంచరిస్తూ ఎవరూలేని ఇంటితాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు. దొంగ నుంచి 11తులాల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తుచేస్తున్నట్లు డిఎస్‌పి సైదానాయక్ వివరించారు. దొంగను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిఐ శివలింగం, ఎస్‌ఐ కె. వినయ్‌కుమార్, ఐడి పార్టీ సిబ్బందిని డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

## మద్యంసేవించి వాహనాలునడిపిన ఇద్దరికి జైలుశిక్ష

### నలుగురికి రూ.40వేల జరిమానా

**గజ్వేల్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:**
మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలుశిక్షతోపాటు మరో నలుగురికి రూ.40వేల జరిమానా విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. కొన్నిరోజుల క్రితం గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఆరుగురు పట్టుబడగా, వారిని గురువారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా, విచారణ చేసి నలుగురికి రూ.40వేల జరిమానాతోపాటు ఒక్కరికి ఒకరోజు, మరొకరికి రెండురోజుల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

## మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

**గజ్వేల్, జనవరి 22 (ప్రభాతవార్త):**
మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మైనార్టీస్ బాయ్స్-1 రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ అధ్యక్షతన నూతన అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థుల ఎంపిక, సర్టిఫికెట్ వెరిఫికేషన్, ప్రవేశ ప్రక్రియ ఏప్రిల్ 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతుందని, స్క్రీనింగ్ పరీక్ష ఫిబ్రవరి 12వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ వహీద్, న్యాయవాది సమీర్, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, జకీర్, అంతావుల్లబేగ్, జాఫరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో 37 కుక్కలకు పోస్టుమార్టం

**యాచారం,జనవరి 22, ప్రభాత వార్త:** యాచారం గ్రామపంచాయతీలో కుక్కలను చంపిన సంఘటనలో పోలీసుల ఆదేశాల అనుసారం యాచారం పశు వైద్యాధికారి రేఖ ఆధ్వర్యంలో 37 కుక్కలను గుర్తించి బుధవారం పోస్టార్టం చేశారు. యాచారంలోని డంపింగ్ యార్డ్ వద్ద జెసిబితో పూడ్చిపెట్టిన కుక్కల కళేబారాలను గుర్తించి పోస్టుమార్టం చేసినట్లు పేర్కొన్నారు. సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు పోలీసు బృందంతో కలిసి డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సుధా రెడ్డి, డాక్టర్ శేఖర్ సిబ్బంది తో కలిసి పోస్టుమార్టం పాల్గొన్నారు.



## గాయత్రీ దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవ పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రీ ఆలయంలో అమ్మవారి 21వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గాయత్రీ దేవి నిత్యపూజ, మహాచండీ హవనం, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన వంటి పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు నాబోతు సిద్ధిరాములు గుప్తా, చెన్నమనేని వెంకటరావు, జోగినపెల్లి మోహన్ రావు, పానుగంటి నరసింహరావు, గాలి బిక్షపతి, వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ పూజల్లో భాగంగా శ్రీ గాయత్రీదేవి అమ్మవారిని అలంకరణ చేసిన దృశ్యం.

## ప్రభుత్వ గురుకులాలలో మెరుగైన విద్య




డ్వాక్రా భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

**యాచారం, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకుల పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేద విద్యార్థులందరూ వసతి గృహాల్లో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామం లో టి జి సి ఈ టి అడ్మిషన్ల అవగాహన కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి సక్రు నాయక్, రాష్ట్ర అధికారి కె నిర్మల, నల్ల కంచె ప్రిన్సిపల్ లీలావతి, కందుకూరు ప్రిన్సిపల్ బి రామయ్య, శంషాబాద్ ప్రిన్సిపల్ పి నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఫ్యాకల్టీ కుంట్ల యాదయ్య కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విద్యార్థుల తల్లి దండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ గురుకులాలు 123 ఉన్నాయని వీటిలో ప్రతి సంవత్సరం 55 వేల వరకు 5వ తరగతిలో అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్నారు. మైనార్టీ గురుకులం తప్ప మిగతా వాటిని 25 జనవరి 2026 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని అర్హులైన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గురుకులంలో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతులకు కూడా ఖాళీలు ఉన్నాయని వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. టి జి ఎస్ ఆర్ డబ్ల్యూ ఈ ఐ ఎస్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ ఉపసర్పంచ్ జనీగే శ్రీశైలం ఆధ్వర్యంలో గురుకుల దరఖాస్తుల విషయంలపై అవగాహన కల్పించారు. రెండు గ్రామాలలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి చైతన్యపరిచారు.

## -విద్యార్థి దశలోనే భక్తి భావం పెంపొందించాలి




శ్లోకాలు పఠిస్తున్న చిన్నారులు

### విద్యావేత్త పర్యాద రామకృష్ణ

**తాండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్య రామ మందిరం నిర్మించి మూడేళ్లు పూర్త యిన సందర్భంగా తాండూరు పట్టణంలోని శ్రీ సంస్కార్ విద్యాపీఠ్ ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఘనంగా రామ మందిర నిర్మాణం ఆవశ్యకతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యావేత్త, మోటివేషన్ వక్త పర్యాద రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే భక్తి భావం, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకం అన్నారు. సుమారు 500ఏళ్ల తరువాత రామ మందిరం నిర్మించు కోవడం యావత్ ప్రపంచమే గర్వించదగ్గ విషయమన్నారు. శ్రీరాముని జీవిత చరిత్ర, ఆయన బోధించిన ధర్మం, కర్తవ్యం, రామాయణంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషకరమని అన్నారు. మరోవైపు విద్యార్థులు శ్రీరాముని వేషధారణ, భక్తి గీతాలు, నాటికలు విద్యార్థులే స్వయంగా శ్లోకాల పఠనంతో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయనిర్మల, వైస్ ప్రిన్సిపల్ కె. సరిత, డైరెక్టర్స్ స్వాతి, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### ..పెద్దేముల్ ఎస్ఐ శంకర్

**పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. బుధవారంరాత్రి బొం కూరు వాగునుంచి పెద్దేముల్ మం డలం జన గాం గ్రామా నికి అక్ర మంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ఇసుక రవాణకు అనుమతులు తప్పనిసరి ఉండాలని అన్నారు. ఎవరైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్



ఫోటో రైట్ అప్ 03: చేగూరులో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు.

## చేగూర్‌లో అట్టహాసంగా క్లస్టర్ ఆటల పోటీలు

**నందిగామ, జనవరి 22, ప్రభాత వార్త:** నందిగామ మండలంచేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన క్లస్టర్ లెవెల్‌లో ఏడు గ్రామ పంచాయతీల క్రీడాకారులు బండోని గూడ, బుగ్గోని గూడ, చేగూరు, కన్హా, నర్సప్పగూడ, తాళ్లగూడ, వెంకమ్మగూడ సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడలు నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ బి గోపాల్ సింగ్, ఫిజికల్ డైరెక్టర్ మండల్ లెవల్‌కు ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగూరు గ్రామ యువ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఫిజికల్ డైరెక్టర్ సిద్ధార్థ ,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, పంచాయతీ సెక్రటరీ శ్రీమతి వీణ ,ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, శాంతినికేతన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రథసప్తమి..రంగనాయకస్వామికి గరుడసేవ

ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త: ఈనెల 25న రథసప్తమి సందర్భంగా రంగనాయక స్వామికి గరుడసేవ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త టిపి.పవనాచార్యులు తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత మన్నారురంగనాయకస్వామి దేవ స్థానంలో రథసప్తమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఆలయంలో ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను గరుడ వాహ నంపై ఊరేగింపు నిర్వహిస్తారని, స్వామి గరుడ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్త పవనాచార్యులు కోరారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

### ..సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్

**పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతన ద్వాక్ర భవన నిర్మాణ పనులకు సర్పంచ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం, తదితర మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. డ్వాక్రా భవన నిర్మాణం చేపట్టడం ద్వారా మహిళలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, గ్రామపెద్దల, యువకుల సహకారంతో మండ లంలోనే తింసాన్‌పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ వినోద్, పంచాయతీ కార్యదర్శి రషీద్‌పాషా, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షులు యండి.అనిఫ్, ఉపాధ్యాక్షులుపల్లె రవి, వార్డు మెంబర్ జోగు క్రిష్ణ, స్కూల్ చైర్మెన్ మంజుల, విఓఏ క్రిష్ణయ్య, గ్రామపెద్దలు గొల్ల వెంకటయ్య, శాంతప్ప, పల్లెరాములు, శ్రీనివాస్, ఈశ్వర్,విజయ్, కారోబార్ క్రిష్ణ పాల్గొన్నారు.



ద్వాక్ర భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

## గ్రామీణ క్రీడాకారులకు సిఎం కప్‌తో కొత్త ఉత్సాహం

### ..నిర్ధ వెల్లి గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్

**కేశంపేట, జనవరి 22, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామం లోగ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి, యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని మట్టిలో మాణిక్యాలు మా గ్రామీణ క్రీడాకారులని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.గురువారం నిర్దవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ భాస్కర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడలపై అవగాహన పెరిగితే యువత శారీరకంగా, మానసికంగా బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నదే సీఎం కప్ ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కర్ణాకర్ గౌడ్, శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, రవికుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు సిలువేరు చంద్రయ్య, రమేష్, చందు, మంజుల జగదీష్, దిద్దెల జంగయ్య, మూఫీస్ ఖాన్, ముత్యాలు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### సర్పంచ్ రవిచందర్ నాయక్

**కుల్కచర్ల,జనవరి 21 ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని సర్పంచ్ రవిచందర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని చెరువు ముందలి తాండ గ్రామ పంచాయతీకి చెందిన ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతోరూ. 2800 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం విద్యా, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తోప్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్‌కి అప్పగించాలి

..అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ నూతన కమిటీ ఎన్నిక

..సిఐటియు జిల్లా అధ్యక్షులు బుస్స చంద్రయ్య

**కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త:** ప్రీప్రైమరీ విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు అప్పగించాలని,అదనపు వేతనాలు చెల్లించాస్తు అంగన్‌వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు అదనపు పనిభారాన్ని తగ్గించాలని,ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు స్కీమ్ వర్కర్స్ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా స్మైను జయప్రదం చేయాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ,ఉపాధ్యక్షురాలు బాలమణి పిలుపు నిచ్చారు.సిఐటీయూ తెలంగాణా అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ నూతన కొడంగల్ ప్రాజెక్టుకమిటీని గురువారం ఎన్నుకున్నారు. ప్రీప్రైమరీ సెంటర్‌లను వికారాబాద్ జిల్లాలో వెంటనే రద్దు చేయాలని లేకుంటే విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రీప్రైమరీ పీఎం శ్రీవిద్య అంగన్‌వాడీ సెటర్లను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తుందని అన్నారు.అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పిస్తు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను కాపాడుకోవాలని సిఐటీయూ అంగన్వఆడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో కార్మికులకు,కర్షకులకు వ్యతిరేకంగా తీసకొస్తున్న చట్టాలపై ఫిబ్రరి 12న దేశవ్యాప్తంగా లేబర్ కోడ్‌లకు జాతీయ నూతన విద్య విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం కొడంగల్ ఐసిడీఎస్ ప్రాజెక్టు నూతన గౌరవ అద్యక్షులుగా అన్నారం అరుణ అద్యక్షురాలుగా నవనీత,కార్యదర్శిగా సంతోష,ఉపాద్యక్షురాలుగా చంద్రకళ,సహయ కకార్యదర్శిగా కే.అరుణ, బాలమణి, సుకన్య, రాముల మ్మలతో పాటు కమిటీ సభ్యులుగా వెంకటమ్మ,నరసింగమ్మ,యాదమ్మ,అంజమ్మలను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ కమిటీ

## క్రీడలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ట్రస్మా కోర్ కమిటీ మెంబర్ నాగయ్య

**వికారాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ు వెలికి సేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు. ట్రస్మా వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రెండు రోజులపాటు ఇండోర్ గేమ్స్‌ను శ్రీ వివేక వాణి విద్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలో వికారాబాద్ నియోజకవర్గం నుండి 26 ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బాబు సింగ్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతోపాటు, శారీరిక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులు సెల్ఫోన్ల ు వాడకూడదని , సెల్ ఫోన్ వలన జ్ఞాపక శక్తి తగ్గుతుందని అదేవిధంగా కండ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు మీ పిల్లల ు వందకు వంద మార్కులు రావాలని కోరుకోవడం కంటే అన్నిట్లో నూ 80-90 శాతం మార్కులు వచ్చిన 100 వచ్చినట్లేనని ఆయన తెలిపారు. అనంతరం ట్రస్మ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం. నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా సమాజం మీద అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేడు ఏఐ లాంటి సాంకేతిక పరిజ్ఞానాలు రావడంతో అందుకు తగ్గట్లుగా విద్యార్థులు పాఠశాల దశ నుంచే సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా క్రీడల పట్ల కూడా విద్యార్థుల ు ప్రోత్సహించాలన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండోర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వీ.ప్రకాష్ చారి, పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సుధీర్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయూష్ ప్రకృతి వైద్యంతో ప్రజలకు ఉపయోగం



వైద్య పరీక్ష చేయించుకుంటున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** నేటి జీవనశైలీతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలకు ప్రకృతి వైద్య చికిత్సతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రకృతి వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ యోగాధ్యయన పరిషత్ (టిజివైపి) కొణిజేటి రోశయ్య ప్రభుత్వ ప్రకృతి చికిత్సాలయం సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిభిరంలో దాదాపు 200 మందికి పరీక్షలు చేసి అవసరమైన చికిత్స, మందులు, పోషక లడ్డూలు, ఆరోగ్య సలహాల పుస్తకాలు అందజేశారు. బ్రూక్‌బాండ్‌కాలనీలోని డ్వాక్రా భవనంలో జరిగిన శిభిరాన్ని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి పరీక్షలు చేయించుకోగా ఆరోగ్య కోసం వైద్యులు సూచనలు చేశారు. బుధవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, స్థానిక నాయకులు ఎండి.సిరాజుద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డిలు శిభిరాన్ని సందర్శించారు. గురువారం మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, గుండె నరేశ్, బాలుయాదవ్‌లు శిభిరాన్ని సందర్శించారు. శిభిరం సమన్వయకర్త డాక్టర్ నవీన్‌జ్యోతి, వైద్యులు జె.ప్రేమలత, జంగయ్య, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ గోపి, మెడికల్ అధికారులు కేతన్, శ్రీవల్లి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్లు, జూనియర్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆన్‌లైన్ ధరఖాస్తు కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్

## మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు

**కొడంగల్,జనవరి 22,ప్రభాతవార్త:** తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కొడంగల్ బాలురకళాశాలలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ రాఘవేందర్ ఓ ప్రకటనలో తెలిపారు.కళాశాలలో సిఇసి,హెచ్ఈసి,ఇంగ్లీష్ మీడియం గ్రూపులకు సంభందించి కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గల మైనార్టీల,నాన్ మైనార్టీ విద్యార్దులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. ఇందుకు గాను ఫిబ్రవరి 28వ తేది వరకు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తు న్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇమామ్ ముక్తి మహమ్మద్ సాలెక్,అడ్వకేట్ మహమ్మద్ జిలాని ,యాసిం ,ఎన్జీఓ కార్యకర్తలు,లీడర్స్,అడ్వకేట్స్ ,పేరెంట్స్,అద్యాపకులు,మహమ్మద్ రావుఫ్ ,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ లో 5వ తరగతిలో ప్రవేశాలు ప్రారంభం...




ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

**దుద్యాల్, జనవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిల్ముల్ మైలారంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలు ప్రారంభించినట్లు ప్రిన్సి పల్ రాఘవేందర్ తెలిపారు. టిపిసిసి మెంబర్ మహ్మద్ యూసూఫ్, చిల్ముల్ మైల్వార్ సర్పంచ్ బాలప్పలచే ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. మండలంలోని 4వ తరగతి చదివే ఆసక్తి గల మైనారిటీ విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 28 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరణ

**-కార్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే, చైర్మన్, మాజీ చైర్మన్**



కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరిస్తునన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** అసాధ్యమైన హామీలు చేసి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తంలు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ బాకీకార్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఇంచార్జి, చైర్మన్, మాజీచైర్మన్లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను అందచేసి కాంగ్రెస్ చేసిన మోసాన్ని వివరిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో అభివృద్ధి అడ్రస్ లేకుండా పోయిందని, పల్లెలు,పట్టణాలు పరేసాన్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కారర్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీం, మాజీ పట్టణ అధ్యక్షులు మోహియుద్దీన్, ఝరాసంగం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం ఆర్ సుభాష్, గడ్డం జనార్ధన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్, విజ్జేశ్వర్, బరూర్ దత్తాత్రి, వెంకట్‌సాగర్, నసీర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిను సన్మానించిన మహిళా సంఘాలు

**కంది, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేర్యాల గ్రామంలోని డిఆర్‌డిఏ ఐకెపి కార్యాలయంలో గురువారం సర్పంచ్ చేవెళ్ల రేఖ వెంకట్‌రెడ్డిని గ్రామైఖ్య మహిళా సంఘాల మహిళలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి మహిళా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయినందున సర్పంచ్ రేఖ వెంకట్‌రెడ్డి డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శివలక్ష్మికి నిర్మాణానికి అనుమతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో సిసి శశికళ, సిఏ లావణ్య, గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి వీరమణి, కార్యదర్శి మమత, గ్రామైఖ్య మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను పాటిద్దాం

**-న్యాల్‌కల్ పంచాయతీలో ఎస్ఐ దోమ సుజిత్**



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ దోమ సుజిత్

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ఆరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని పంచాయితీ కార్యాలయంలో ఎస్ఐ దోమ సుజిత్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను తోలాలని సూచించారు. మద్యం సేవించి వాహనాన్ని నడపొద్దని, వేగంగా వాహనాన్ని తోలవద్దని సూచించారు.

**సమస్యలు తలెత్తకుండా చూడండి-గ్రామ సభలో గ్రామస్థులు...**

రానున్న వేసవిలో నీటిసమస్య తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లో గురువారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్థులు అధికారులు, పాలకులదృష్టికి తెచ్చారు. వేసవి కాలం రాకముందే గ్రామంలోని పలువీధులలో నీటి ఎద్దడి నెలకొందని గుర్తుచేశారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేలాచూడాలని, రాత్రివేళలో గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు కుక్కల బెడద అధికంగా ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తంచేశారు. న్యాల్‌కల్ మండలకేంద్రం అయినందున అంబులెన్స్‌సౌకర్యం కల్పించాలని గ్రామస్థులువినతి చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ దోమ సుజిత్, సర్పంచి జ్యోతిలక్ష్మి ప్రవీణ్, ఉప సర్పంచి సరోజ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సొసైటీచైర్మన్ సిద్ధలింగయ్యస్వామి, పార్టీలనాయకులు, వార్డుసభ్యులు, గ్రామస్థులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిహెచ్ఈఎల్ డిపోలో రోడ్డుభద్రత వారోత్సవాలు

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:** బిహెచ్ఈఎల్ డిపోలో గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ ఆర్ఎం(ట) సరస్వతి, ఏసిపి వెంకటేష్, సిఐ ట్రాఫిక్ విద్యాసాగర్, ఆర్‌సి పురం సిఐ లా అండ్ ఆర్డర్ జగన్నాథ్, ఎంవిఐ పటాన్‌చెరు గౌతమ్, డిపో మేనేజర్ సుధాలు పాల్గొని రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. 3 దశాబ్దాల నుంచి డ్రైవర్ ఫ్రీ యాక్సిడెంట్‌లకు రన్‌రావు, పివి సుబ్బారాజు, యంఎస్ రావ్‌లకు బహుమతులు అందచేశారు. రోడ్డు భద్రతపై ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు వ్యాస రచన పటీలు నిర్వహించి ప్రతిభ చాటిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు అలిషా పఠ్నాయక్, ఎస్‌కె అద్రేనా ఫిర్దోస్, ఉమైజా అన్వర్, ఆర్ ఇంతియా, శావియా ఫాతిమా, ఎల్‌బినా దెబ్బర్మాలకు బహుమతులు అందచేశారు.

## ఎఐటియుసిలో చేరిన సంతోష్‌కుమార్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:** ఎంఆర్ఎఫ్ పరిశ్రమ మాజీ యూనియన్ నాయకులు సంతోష్ కుమార్, ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్,, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ గార్ల సమక్షంలో ఏఐటీయూసీ లో చేరడం జరిగిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ఎం.ఏ. రెహమాన్ గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఏఐటియుసి లో చేరిన సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులలో కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఏఐటియుసి బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ. రెహమాన్, వెంకటారాజ్యం, చిరంజీవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, సాయిలు, శివశంకర్, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా జైత్రీరామ్

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా డి జైత్రీ రామ్ బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న జైత్రీ రామ్‌ను కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలుకగా కార్యాలయంలో కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన సత్య ప్రవీణ్ శిక్షణకు వెళ్లడంతో జైత్రి రామ్‌ను జహీరాబాద్‌కు బదిలీ చేస్తూ మున్సిపల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జైత్రి రామ్ మరో 6 నెలలలో పదవీ విరమణ పొందనున్నట్లు తెలుస్తోంది.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**-మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్**

**పెద్ద శంకరంపేట, జనవరి 22, ప్రభాతవార్త:** జిల్లాలోని రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదేవ్ కుమార్ తెలిపారు. గురువారం నాడు మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుబుక్కు వివరాలతో సమీపంలోని మీసేవ లేదా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ది పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ అత్యంత అవసరమని అని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ 11 అంకెల బార్కోడుతో తో కూడిన ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ అని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను 100 పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి సుభాష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినీత్, అఖిల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి గౌడసంఘం నూతనకమిటీ

**కొమురవెల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం కొమురవెల్లి గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం గౌరవాధ్యక్షులు తాళ్లపల్లి సత్తయ్యగౌడ్, బత్తిని మల్లేశంగౌడ్, అధ్యక్షులుగా ముత్యం నర్సింలుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా శివలింగ రమేష్‌గౌడ్, బత్తిని శివయ్యగౌడ్, కోశాధికారిగా ముత్యం చిన్న కనకయ్యగౌడ్, కార్యదర్శిగా దొడ్ల విష్ణుమూర్తిగౌడ్, ముఖ్య సలహాదారుడుగా ముత్యం అంజయ్యగౌడ్, అశోక్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కొమురవెల్లి గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరాలయంలో బిఆర్ఎస్ నాయకుల పూజలు

**గజ్వేల్, జనవరి 22, ప్రభాతవార్త:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో బిఆర్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రజ్ఞాపూర్‌లోని విఘ్నేశ్వర దేవాలయంలో మర్కంటి కనకయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో 4వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్, మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డితో పాటు స్థానిక బిఆర్ఎస్ నేతలు మల్లేశం, తుమ్మ నర్సింలు, ఎల్ల శ్రీనివాస్, కాటు కళ్యాణ్, మల్లమైన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ తిరుమలనాథస్వామి బ్రహ్మోత్సవాలు

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి రామాయంపేట మండలం చల్మెడగ్రామంలో వెలిసిన శ్రీతిరుమల నాథ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 24వ తేది శనివారం నుండి ప్రారంభమవున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమ వివరాలు: 24.01.2026 శనివారము సా.6.00గం నుండి శాంతిపాఠం, విష్వక్సేనారాధన, పుణ్యవాహచనం, రక్షబంధనం, అంకురార్పణం, ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్ఠి. 25.01.2026 ఆదివారము ఉ 8.00గం నుండి ధ్వజారోహణం, దేవతాహ్వాణము, మూలమూర్తుల అభిషేకం, అలంకారం, నైవేద్యం, హారతి, సా3.00గం నుండి శుభలగ్న సుముహూర్తమున స్వామివారి కళ్యాణ మహోత్సవము, హోమం, బండ్లు తిరుగుట, నైవేద్యం, హారతి, తీర్థప్రసాద గోష్ఠి. 26.01.2026 సోమవారం ఉ8.00గం నుండి బాల భోగం, నిత్యహోమం, అభిషేకం, అలంకారం, గరుడోత్సవం, నైవేద్యం, హారతి, తీర్థప్రాసాదగోష్ఠి. సా5.00గం నుండి ఆరాధన, నిత్యహోమం, రథోత్సవము, ఆరగింపు, హారతి, తీర్థప్రసాద గోష్ఠి. 27.01.2026 మంగళవారం ఉ8.00గం నుండి మ12.00గం వరకు నిత్యహోమం, పూర్ణాహుతి, చక్రతీర్థం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాద గోష్ఠి. సాయంత్రం ద్వాదశారాధన, ఏకాంతసేవ, పండిత సన్మానం, తీర్థప్రసాద గోష్ఠి ఉంటుందని పేర్కొన్నారు.

## బాల్య వివాహాలను అడ్డుకోవాలి

**-సిబ్బందికి సూచించిన సర్పంచ్ హరికృష్ణ**

**అల్లాదుర్గం, జనవరి 22, ప్రభాతవార్త:** బాల్య వివాహాలను ఆరికట్టాల్సిన అవసరరం ప్రతి ఒక్కరిపై ఉందని సర్పంచ్ హరికృష్ణ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగమణిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దాపూర్‌లో ఏఎల్‌ఎంఎస్‌సి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గ్రామ పిల్లల సంరక్షణ కమిటీని సర్పంచ్ హరికృష్ణ ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ హరికృష్ణ మాట్లాడుతూ పిల్లల శ్రేయస్సుకు గ్రామస్థులు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉండేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు. గ్రామ సర్పంచ్ జహరికృష్ణను అంగన్‌వాడి బాధ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉప సర్పంచ్, పాలవర్గసభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, పోషకులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సర్కార్ విద్యకు పెద్దపీట వేస్తుంది

**-సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ అత్తు**

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేస్తున్నారని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ అత్తు అన్నారు. మండల పరిధిలోని మిట్టపల్లిగ్రామంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్‌పాఠశాలలో 2026-27 సంవత్సరానికిగానూ 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు అడ్మిషన్లను ఆయన గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ రియాజ్, పార్టీ నాయకలు తప్పెట శంకర్, మధు, గాయజొద్దీన్, ఫయాజ్, నజ్జు, బాబా, ఫరీద్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

**-మర్కంటి కనకయ్య, మన్నె వెంకటేష్, బొగ్గుల సురేష్**



ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న డాకని బిక్షపతి

**గజ్వేల్, జనవరి 22, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6 వార్డుల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు మర్కంటి కనకయ్య, మన్నె వెంకటేష్, బొగ్గుల సురేష్‌లు పేర్కొన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్‌లోని 4వ వార్డులో అధ్యక్షుడు మల్లేశం, 5వ వార్డులో అధ్యక్షుడు ఎక్కల్‌దేవ్ కనకయ్య, 6వ వార్డు డాకని బిక్షపతిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు తలకొక్కుల దుర్గాప్రసాద్, దుంబాల అరుణ భూపాల్‌రెడ్డి, ఊడెం కృష్ణారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేష్, తుమ్మ నర్సింలు, తుమ్మ శ్రీనివాస్, కొనమైన రమేష్, యువజన విభాగం నాయకులు కాటు కళ్యాణ్, కొనమైన రమేష్, కానుగుల విఠల్, మహేష్, బెదరమైన కుమార్, రొట్టెల శ్రీనివాస్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేశంగౌడ్, పంబాల శివకుమార్, కుమ్మరి రమేష్ పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన సదస్సు

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో సిద్దిపేట రూరల్ మండలం చింతమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఫైనాన్షియల్ లిటరసీపై ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, ఏటీఎం డిజిటల్ లావాదేవీలు, సైబర్‌మోసాల నుంచి రక్షణవంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ జమ్ముానాయక్, హెచ్ఎం కొత్త రాజిరెడ్డి, సర్పంచ్ లతాశంకర్, వైద్యాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 25న మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీ

**సిద్దిపేట రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :** మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీ సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలో ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి జంగాపల్లి వెంకట నర్సయ్యలు గురువారం తెలిపారు. మౌంటెన్ బైక్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలో భాగంగా ఎలైట్‌మెన్ అండ్ ఉమెన్, మెన్ అండర్ 23, మెన్ అండ్ ఉమెన్ జూనియర్స్,యూత్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సైకిల్‌లిస్టులు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీలలో జరిగే జాతీయస్థాయి మౌంటెన్ బైక్ పోటీలో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. ఈనెల 24లోపు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ క్రికెట్ స్టేడియం ఆవరణలో గల కేలో ఇండియా సైక్లింగ్ సెంటర్‌లో ఎంట్రీ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9618711446 నంబరును సంప్రతించాలని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

**-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



19వ వార్డులో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 22 (ప్రభాతవార్త):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని మరోసారి బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో వార్డు అధ్యక్షుడు పిట్ల కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి కేవలం కెసిఆర్ హయాంలోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల దేవేందర్, ఆర్‌కె.శ్రీను, వెంకటేష్‌గౌడ్, తాళ్ల శ్రీను, పుండరికం, మైనార్టీనాయకులు అఫీజ్, నవాజ్, సాజిద్‌పాషా, రషీద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**20వ వార్డులో....**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పండుగ వాతావరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఇంచార్జ్, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**2వ వార్డులో...**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు, మాజీ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, నరేష్‌గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసిలోనే విధులు నిర్వహించాలి

**-పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్**



దీక్షలో పాల్గొన్న నాయకులు

**పటాన్‌చెరు, జనవరి 22, ప్రభాతవార్త:** పటాన్‌చెరు డివిజన్ నుండి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని వీడి అధికారులు తెల్లాపూర్ కార్యాలయం నుండి విధులు నిర్వహిస్తున్నందుకు స్థానిక డివిజన్ ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. అత్యధిక పేదలు నివసించే పటాన్‌చెరులో వారికి సత్వరసేవలు, సమస్యల పరిష్కారానికి కచ్చితంగా జీహెచ్ఎంసీ పటాన్‌చెరు సర్కిల్ కార్యాలయం నుంచే జీహెచ్ఎంసీ అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కనగల ఫ్రీడమ్‌పార్క్‌వద్ద నిర్వహించిన ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష (ధర్నా కార్యక్రమం)లో స్థానిక ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనడంతో శాంతియుతంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విటల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ అధ్యక్షులు భరత్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లోకి కార్యకర్తలు

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్‌రావు నివాసంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో అధికారికంగా చేరారు. ఈ చేరికలతో గుమ్మడిదల రాజకీయాల్లో బిఆర్ఎస్ బలం మరింత పెరిగినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా హరీష్‌రావు పార్టీలోచేరిన కార్యకర్తలకు బిఆర్ఎస్ కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరు బిఆర్ఎస్ ఇంచార్జ్ పార్టీ ఇన్చార్జి ఆదర్శరెడ్డి, మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఏండిఆర్ ఫౌండేషన్ పృథ్వీరాజ్, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సురభి కుమార్‌గౌడ్, ఏండిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధుసూదన్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండే విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలి

**మర్కుక్, జనవరి 22, ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్ననాటినుండే క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవచూపాలని జిఎంటి కో-ఆర్డినేటర్ లయన్స్ క్లబ్ 320డి లయన్ పరమేశ్వరచారి, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కుమార్‌లు అన్నారు. గురువారం మండలపరిధిలోని శివారు వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో లయన్ పరమేశ్వరచారి ఈనెల 26న తనజన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉపయోగపడే నాలుగు కార్పెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మల్లేశంగౌడ్, లయన్స్ క్లబ్ మైత్రి అల్వాల్ ప్రెసిడెంట్ రమణారావు, స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య, ఎంఈవో వెంకటరాములు, ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి, ఉపాధ్యాయులు కొత్త నరేందర్‌రెడ్డి, తుమ్మ కుమార్, సృజన, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ పరికరం స్ప్రేయర్ల పంపిణీ

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** రైతులకు అవసరమైన పరికరాలు పంపిణి చేస్తూ కాంగ్రెస్ సర్కార్ మరో మారు రైతు ప్రభుత్వంగా చాటుకుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యావసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రైతు వేదికల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 39 మంది రైతులకు వ్యవసాయ పరికరాలైన స్ప్రేయర్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ షా గుప్తా ఇఫ్రాత్, తహసీల్దార్ ప్రభులు, మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

**-న్యామతాబాద్ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి**

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని, పారిశుద్యానికి మొదటిప్రాదాన్యత ఇవ్వాలని మండలపరిధిలోని న్యామతాబాద్ సర్పంచ్ కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో ఆయాశాఖల అధికారులు, ఉప సర్పంచ్, వార్డుసభ్యులతో తొలిసమావేశాన్ని నిర్వహించారు.

**విద్యార్థులకు బూట్ల పంపిణీ...**

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులందరికి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి బూట్లు, పైతాపులు అందచేశారు. ఆయాకార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుణ్యవతి, ఏఈఓ సాయిలు, వైద్యసిబ్బంది కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ జయరాజ్, వార్డుసభ్యులు వీరన్న, విజయలక్ష్మి, సుందర్, మనోహర్, కె.రాజు, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిబిపేటలో ఉచిత పశువైద్య శిబిరం

**కల్హేర్, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిబిపేట గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి, పశు సాంప్రదాయక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించగా సర్పంచ్ సంతోషమ్మ సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శిబిరాఆనికి చేరుకున్న పశులకు పరీక్షలు చేసి చికిత్స అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు సంతోషమ్మ సాయిలు, చాకలి హన్మండ్లు, మడకల ప్రవీణ్ పాడి రైతులు, గోపాల మిత్ర సూపర్‌వైజర్ తుక్కారెడ్డి, ఎల్ఎస్ఎ సూర్యకాంత్, గోపాల మిత్రలు జి శ్రీనివాస్, ఎస్ సంతోష్, ఏ అశోక్, ఓఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త:** దుద్దెడ శివారులోని రాజీవ్‌రాహదారిపై టోల్‌ప్లాజ వద్ద గురువారం కొండపాక పిహెచ్‌సి వైద్యులు శ్రీధర్ అధ్వర్యంలో టోల్‌ప్లాజ సిబ్బందికి వైద్య పరిక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో దుద్దుడ సబ్ సెంటర్ సిబ్బంది, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## మోడీ కానుకగా టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

**బెజ్జంకి, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాచారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆర్థిక సహాయంతో జన్మదినం సందర్భంగా ప్రధాని మోడీ కానుకగా హెచ్ఎం నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైకిళ్లు పంపిణీ చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సెకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగానే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొలిపాక రాజు, జిల్లా కౌన్సిలర్ మెంబర్ బుర్ర మల్లేశం, సర్పంచ్ బైరా మానస రాజేందర్, పార్టీ నాయకులు సునీతగౌడ్, రమేష్‌యాదవ్,నేతి మహేష్, గుంటి సాయిచందు, వార్డు సభ్యులు అశోక్,రాజు, కవిత, సోని, రాంసాగర్ ఉపసర్పంచ్ అడుకని వీరేశం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళకు ఆర్థికసహాయం అందజేత

**సిద్దిపేట రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్ అత్తు గురువారం రూ.10 వేల ఆర్థిక సహాయం అంజేశారు. 9వ వార్డుకు చెందిన మహిళా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ వైద్యం ఖర్చులు ప్రభుత్వమే భరించేలా జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ్మా, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, జగ్గారెడ్డిల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో మహేందర్, తప్పెట శంకర్, మధు,గాయజొద్దిన్, సాయిబాబా, ఫరీద్, సాధిక్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్

**-మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్, జనవరి 22 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలు వస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రులు కేటీఆర్, మాజీ హరీష్ రావులకు నోటీసులు ఇస్తూ కక్ష రాజకీయాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ఎన్ని కుయుక్తులు చేసినా మున్సిపల్‌లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణపార్టీ అధ్యక్షులు నగేష్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రావుపాటిల్,పండరి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంబదాస్, సర్పంచులు వెంకటేశం, సిద్ధూ, గణపతి, నాయకులు నర్సింలు యాదవ్, సంజీవ్‌కుమార్, శివకుమార్, సద్దాం, శ్రీధర్‌రెడ్డి, అబ్బు తదితరులు ఉన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**సదాశివపేట, జనవరి 22, ప్రభాతవార్త:** గురువారం సదాశివపేట పట్టణంలోగల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో కమ్యూనిటీ లీడర్స్ సమావేశంలో పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని 5వతరగతిలో ప్రవేశం పొందుతారని తెలిపారు. ప్రస్తుతం 10వతరగతి చదువుతున్న విద్యార్థులు కూడా వచ్చే విద్యాసంవత్సరం ఇంటర్ మొదటిసంవత్సరంలో ప్రవేశం కల్పిస్తారని, ఈతరగతుల్లో మొత్తం 80 విద్యార్థులలో 60మంది మైనార్టీ విద్యార్థులకు, 20 సీట్లు నాన్ మైనార్టీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారని, అదేవిధంగా 6,7, 8తరగతులు, ఇంటర్ ద్వితీయసంవత్సరంలలో మిగిలినవాటికి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారని అన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్లు గౌస్, జగదీశ్వర్, నాయకులు అశ్వాక్‌పటేల్, టీచర్స్, ఎంఆర్సి స్టాఫ్ అక్బర్, రాజేశ్వర్, రిపోర్టర్ హాజీ, షకీల్, ఘని పాల్గొన్నారు.

## నేటినుంచి వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



ఆలయంలో కొలువున్న శ్రీవేంకటేశ్వరస్వామి దృశ్యం

**పుల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సింగూరుగ్రామంలో శ్రీకళ్యాణసుందరవేంకటేశ్వర స్వామి 39వ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభంకానున్నాయి. మాఘ శుద్ధ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 23వతారీఖు నుంచి 26వతేదీవరకు ఉత్సవాలను నేత్రపర్వంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

**అహ్లాదకరమైన వాతావరణం...**
సింగూరుప్రాజెక్టుకు పరిసరాల్లో ప్రశాంతవాతావరణంలో ఆలయాన్ని నిర్మించారు. ప్రాజెక్టు సందర్శనకువచ్చే పర్యాటకులు, పరిసరగ్రామాల భక్తులు ఆలయంలోని స్వామివారితోపాటు ఆలయమండపంలోని నవగ్రహాలను దర్శించుకునేందుకు తగు ఏర్పాట్లుచేశారు.
నాలుగురోజులపాటు ఉత్సవకార్యక్రమాలు కొనసాగుతాయి. ఆలయంలో జరుగనున్న 39వ బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకోవాలని ఆలయ అర్చకులు బెల్లంకొండ శ్రీనివాసాచార్యులు, సర్పంచి నందికంటి శ్రీనివాస్ ముదిరాజ్‌లు సూచించారు.

## రోడ్డు పక్క పొదల తొలగింపు-గుంతల పూడ్చివేత

**-సొంతడబ్బుతో రోడ్డు గుంతలు పూడ్చిస్తున్న సుభాష్‌చంద్రబోస్**

**నాగల్‌గిద్ద, జనవరి 22, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ నుంచి మండల కేంద్రమైన నాగల్‌గిద్దకు వెళ్లేరోడ్డుపై గుంతలుపడటం, రోడ్డుకు ఇరుపుల పిచ్చి మొక్కలు మొలవడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించే ఆస్కారం లేక, రాత్రిపూట ప్రయాణం ప్రాణసంకటంగా మారడంతో స్పందించిన సర్పంచి స్వంతనిధులు వెచ్చించి రోడ్డుకు మరమ్మతు చేయించారు. మండలపరిధిలోని ముక్తాపూర్‌కు వెళ్లే మెయిన్‌రోడ్డు మధ్యలో గోతులు పడటం, రోడ్డుకు ఇరువైపుల పిచ్చిమొక్కలుమొలచి ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న సర్పంచి సుభాష్‌చంద్రబోస్ జెసిబి సహకారంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కలను తొలగింపచేయడమే కాకుండా రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను మొరంతో మూయించివేశారు. రోడ్డుకు చేస్తున్న మరమ్మతు పనులను సర్పంచితో పాటు ఉపసర్పంచి టి. తులసమ్మ, వార్డుసభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు.

## ఓల్డ్ ఎంఐజీ కాలనీలో అభివృద్ధి పనులు

**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో 80లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు గురువారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. నేతాజీ ఫంక్షన్ హాల్ రెనోవేషన్ పనులకు శ్రీకారంచుట్టారు. ఫంక్షన్ హాల్ మరమ్మతులు, ప్రహరీగోడ, మరుగుదొడ్లు, విద్యుత్ పనులు, కిచెన్‌షెడ్ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి వివరించారు. వివేకానంద మైదానంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు, రీడింగ్‌రూమ్ సమీపంలో ప్రహరీగోడ నిర్మాణం, ఎఫ్‌పార్క్‌లో షెడ్‌నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఆయాకార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీలనాయకులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు పూజలు



విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జనవరి 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇరక్‌పల్లి పంచాయితీ పరిధిలోని సర్వే నంబర్ 44లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు గురువారం శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మేగతాండ సర్పంచ్ హాటిసింగ్, కుభతండా సర్పంచ్ రాజు, విద్యుత్, రెవిన్యూ అధికారులు హనుమంత్‌రెడ్డి, ఆయా తాండాల వాసులు పాల్గొన్నారు.

## గాంధీ పేరు మార్పును కేంద్రం వెనక్కి తీసుకోవాలి



ఉపాధి హామీ కూలీలో మాట్లాడుతున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 22, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం పేరుతో అప్పటి యుపిఎ ప్రభుత్వం ఏర్పాటుచేసిందని మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. కేంద్రప్రభుత్వం గాంధీపేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఎఐసిసి, టిపిసిసి పిలుపులో భాగంగా గురువారం జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డిసిసిఅధ్యక్షులు అంక్షరెడ్డి ఆదేశాలమేరకు మండల పరిధిలోని గ్రామాలలో పర్యటించి కూలీలవద్దకు వెళ్లి పథకం రద్దుచేస్తే జరిగేనష్టాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు లింగంపల్లి శ్రీనివాస్, ఎల్లయ్యయాదవ్, ఎరుపుల కళ్యాణికృష్ణ, మల్లం బాలయ్య, చెరుకు రమణారెడ్డి, దండు రవీందర్, కొమ్ము రాములు, జనగాం శ్రీకాంత్, చింతల పర్శరాములు, కె.మోహన్‌రెడ్డి, బత్తిని నర్సింలు, దండు నర్సింలు, నర్సింలు, సాయిబాబా, రేష్మబేగం, మురళి, వెంకటనర్సింహారెడ్డి, సంపత్, బాబులు సాయికృష్ణ, స్వామి, రేణుక, మల్లేశం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య పడిపూజలో మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జనవరి 22, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో శ్యామ్‌రావు నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శివయ్యస్వామి మహాపడిపూజ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వారు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ ఎంపిటిసి ముజామిల్, పట్టణపార్టీ అధ్యక్షులు నగేష్, మాజీ ఎంపిటిసి రాజునాయక్, నాయకులు సంజీవ్‌కుమార్, శివస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లు షాపులు వద్దంటూ కోర్వోలు సభలో గందరగోళం

**-తీర్మానం చేశాక సద్దుమణిగిన గ్రామ సభ**



బెల్టు షాపులు వద్దంటూ కోర్వోలు గ్రామ సభలో గందరగోళం జరుగుతున్న దృశ్యం

**చౌటకూరు. జనవరి 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోర్వోలులో గురువారం జరిగిన గ్రామ సభ గందరగోళంగా, రసాభాసగా (మహిళలు వర్సెస్ మగాళ్లు) సాగింది. గ్రామ సర్పంచి బచ్చుగూడెం సునీతాప్రవీణ్‌రెడ్డి అధ్యక్షతన గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం తొలి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి గ్రామంలోని పలు కిరాణాదుకాణాల్లో, డబ్బాల్లో, ఇతర ప్రాంతాల్లో అక్రమంగా కొనసాగుతున్న మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇకనుంచి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలు చేయవద్దంటూ సర్పంచి తీర్మానం ప్రవేశపెట్టగా, సభకు హాజరైన పలువురు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమకు నిత్యం మద్యం తాగే అలవాటు ఉందని, గ్రామంలో బెల్టు షాపులు మూసేస్తే చౌటకూరు, శివంపేటకు వెళ్లి మద్యం తెచ్చుకునే స్తోమత లేదని, వైన్‌షాపుల వద్ద మద్యం సేవించి వాహనాలపై ఇళ్లకు వస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నామని మరి కొందరు గందరగోళానికి పూనుకున్నారు. ఈ నెల 18న గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు గ్రామంలో మద్యం సేవించి మంజీరానదిలో మునిగి మృతి చెందాడంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేయడంతో కొంతసేపు సభ రసాభాసగా మారడంతో స్పందించిన సర్పంచి గ్రామంలో బెల్టు షాపులు వల్ల ఏర్పడుతున్న సమస్యలను వివరిస్తూ ఎన్నికల సందర్భంగా చేసిన హామి మేరకు గ్రామంలో ఇకనుంచి బెల్టు దుకాణాలు నిర్వహించేది లేదని సర్పంచి హుకుం జారీ చేశారు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహణకు అడ్డుకట్టు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని సర్పంచి సభలో ప్రకటించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మౌలిక వసతులు (అధ్వాన్నంగా మరుగుదొడ్లు, ప్రహరీగోడ లేదని) లేవని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడివప్ప సభ దృష్టికి తెచ్చారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి బి. మల్లేశం, ఉపసర్పంచి టెక్మాలు ప్రవీణ్, మాజీ సర్పంచి నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచి ముకుందంముదిరాజ్, పుట్టి మోహన్, సారర రాజ్ కుమార్, చందాపురం మాణిక్యం, రమేశ్, చక్రియాల శ్రీనివాస్, అయోధ్య, సీతారాం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిమ్మిక్కులు నడవడం లేదనే కుట్రచేస్తున్న మంత్రి

**-కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**

**హుస్నాబాద్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:**
తన రాజకీయ స్వలాభం కోసమే హుస్నాబాదును కరీంనగర్లో కలిపేందుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ కుట్రలు చేస్తున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ మండిపడ్డారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని నాలుగో వార్డులో కాంగ్రెస్ బాకీకార్డు పేరిట ఇంటింటికి కరపత్రం అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన పేరుతో హుస్నాబాద్‌ను తీసుకెళ్లి కరీంనగర్‌లో కలిపితే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఎవరి లాభం కోసం హుస్నాబాద్‌ను తీసుకెళ్లి కరీంనగర్‌లో కలుపుదామంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన 420 హామీలను మరో వందేళ్లు అయినా అమలుచేయలేదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీ

**హుస్నాబాద్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:**
జాతీయ రహదారిభద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులతో కలసి హుస్నాబాద్ మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ యోగేశ్వర్‌సింగ్ శుక్రవారం రోడ్డుభద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ర్యాలీ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుంచి మొదలై అంబేద్కర్ చౌరస్తా మీదుగా తిరిగి మల్లెచెట్టు చౌరస్తా వరకు సాగింది. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్ రవిందర్, పోలీస్ అధికారులతోపాటు ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పోలీసులపై సిపికి ఫిర్యాదు

**-అక్రమంగా కేసును నమోదు చేస్తున్నారని ఆరోపణలు**



సిపికి ఫిర్యాదు చేసిన విద్యార్థిసంఘం నాయకుల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఎబివిపి జాతీయ కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సంఘం నాయకులతో కలిసి హుస్నాబాద్ పోలీసులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చేసిన ఫిర్యాదులో హుస్నాబాద్ పోలీసులు అత్యుత్సాహంతో ఎబివిపి నాయకులపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారని, హుస్నాబాద్ ప్రాంతంలో ప్రజాపాలనలో ఎబివిపి నాయకులు ఏకార్యక్రమం చేపట్టినా, విద్యారంగసమస్యలపై ప్రశ్నించినా ఉద్దేశపూర్వకంగా అక్రమకేసులు బనాయిస్తున్నారని, ఈనెల 7వతారీకున మహమ్మదాపూర్ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయులు వేణుగోపాల్ తన పాఠశాలలోని బాలికలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అడిగినందుకు తమ నాయకులపై కేసులు బనాయించి జైలుకుపంపే ప్రయత్నంచేశారు కాని, లైంగికవేధింపులకు గురిచేస్తున్న ఉపాధ్యాయుడిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వాపోయారు. సిపికి ఫిర్యాదు చేసిన వారిలో సంఘం జిల్లా కన్వీనర్ ఆదిత్య, నగర కార్యదర్శి పరుశురాంతోపాటు తదితరులు ఉన్నారు.

## మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త**
హుస్నాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికిగాను ప్రవేశాలు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ సత్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని తమ పాఠశాలలో మైనార్టీ నాయకులతో కలిసి ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మైనార్టీ పాఠశాలలో 5వతరగతితోపాటు ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి, హెచ్‌ఈసి గ్రూపులు ఇంగ్లీష్‌మీడియంలో బోధన ఉంటుందన్నారు. అడ్మిషన్లకు పాఠశాలలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మైనార్టీ నాయకులు, సహాయ కార్యదర్శి ఎండి సాజిద్ పాషా, ఖుద్‌రఫ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## పెద్దమాసాన్‌పల్లి జిల్లాలోనే ఆదర్శగ్రామంగా నిలవాలి

**-సిపి సాధన రష్మి పెరుమాళ్**



మొక్కలు నాటుతున్న సిపి రష్మి పెరుమాళ్

**తొగుట, జనవరి 22, ప్రభాతవార్త:**
జిల్లా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను సందర్శించిన మొదటి గ్రామం ఇదేనని..అందుకే పెద్దమాసాన్‌పల్లి గ్రామస్థులందరూ ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తూ జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలవాలని సిపి సాధన రష్మి పెరుమాళ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లిలో గురువారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచి పన్యాల ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద హెల్మెట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా సిపి సాధన రష్మి పెరుమాళ్ పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనాదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఇది పోలీసు కోసం కాదని మీ కుటుంబ భద్రత కోసమని తెలిపారు. సామాజిక బాధ్యతగా వంద హెల్మెట్లను విరాళంగా ఇచ్చిన సర్పంచి పన్యాల ప్రవీణ్‌రెడ్డిని సిపి అభినందించారు. గ్రామస్థులతో నేరుగా ముచ్చటించి రహదారి భద్రతపై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. హెల్మెట్ల పంపిణీ అనంతరం హెల్మెట్లు ధరించిన వాహనదారులతో నిర్వహించిన బైక్ ర్యాలీని కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. హెల్మెట్ ధరించండి- సురక్షితంగా ఇంటికి చేరండి అనే నినాదంతో ర్యాలీ సాగింది. కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి నర్సింలు, తొగుట సిఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్, ఉపసర్పంచి బోయిని శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపి మొక్కలు నాటారు.

## బొమ్మారెడ్డిగూడెంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

**-జోగిపేట ట్రాన్స్‌కో డిఈఈకి సర్పంచి, గ్రామస్థుల వినతి**



ట్రాన్స్‌కో డిఈఈకి వినతిపత్రం అందచేస్తున్న సర్పంచి, గ్రామస్థులు

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌కో జోగిపేట డిఈఈ శ్రీనివాస్‌కు గ్రామ సర్పంచి జైపాల్‌నాయక్ గ్రామస్థులతో కలిసి గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచి జైపాల్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ధ్వంసమైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలు అమర్చాలన్నారు. సేవాలాల్‌మహారాజ్ ఆలయంవద్ద ఉన్న 11కెవి విద్యుత్‌లైన్‌లను తరలించాలన్నారు. పంచాయతీ కార్యాలయం నుంచి ఆశ్రమ పాఠశాల వరకు, ఆలయం నుంచి తట్టెకుంట వరకు, ఎసన్‌చెరువు మెట్టనుంచి అలుగువరకు సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు, కేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన తాండకు చెందిన విశ్రాంత అధికారులు భోల పాండురంగం, విఠల్, రవీందర్ నాయక్, గణపతి నాయక్, రాజు, విజయ్, కిటు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్...

**నారాయణఖేడ్, జనవరి 22, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ పట్టణంలోని కిష్టయ్యమాస్టర్ మాజీసర్పంచి కాలనీలో మున్సిపల్ సిబ్బంది కాలనీలో మురికిని తొలగించి దుర్వాసన రాకుండా అందులో బ్లీచింగ్‌పౌడర్ వేస్తున్నట్లు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. అదే విధంగా ప్రతి వార్డులోనూ మురికి కాల్వలోని మురికిని తీసివేసి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ ఇతరత్రా మందు పౌడర్లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలుతీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో శానిటేషన్ పండ్లను చేయిస్తున్నట్లు శానిటైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**



బైక్ ర్యాలీలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:**
వాహనదారులు వాహనాలు నడిపే ముందు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సూచించారు. గురువారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో రోడ్డుభద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ద్విచక్ర వాహనదారులకు స్వయంగా హెల్మెట్‌ను తొడిగారు. అనంతరం ఎమ్మెల్యే సైతం హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనం నడుపుతూ బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపే ముందు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించడంతోపాటు వాహనం నడిపేముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తూప్రాన్ డిఎస్పీ నరేందర్‌గౌడ్, మెదక్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, పట్టణ పోలీసులతో పాటు కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
క్షయరహిత జిల్లాగా మార్చడమే తమలక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్, జిల్లా నియంత్రణ అధికారి నిర్మలారెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని నాసర్‌పూర పట్టణ ఆరోగ్యకేంద్రంలో టీబీముక్త్ భారత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న 45మందికి ఎక్స్‌రే, తెమడ పరీక్షలు నిర్వహించి వారికి తగునివారణ, జాగ్రత్తచర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ రాజు, మల్లయ్య, డాక్టర్ మనోహర్, ఆరోగ్యశాఖసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దిపేట యువత కోసం హరీష్‌రావు ఉద్యోగ యాప్

**-త్వరలోనే సిద్దిపేటలో ప్రారంభం**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 57రకాల పోటీపరీక్షలకు సిద్ధంచేసేలా హరీష్‌రావు ఉద్యోగ యాప్‌ను రూపొందించారు. ఆన్‌లైన్ వేదికను త్వరలోనే సిద్దిపేట యువత కోసం ఉచితంగా తరగతులు వీక్షించే సదుపాయాన్ని ప్రారంభించనున్నారు. సిద్దిపేట నిరుద్యోగ యువత కోసం తన స్వంత ఖర్చులతో యాప్‌ను రూపొందించారు. 57 పోటీపరీక్షలకు 400 నమూనా ప్రశ్నాపత్రాలతో ఉచితంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తారు. సిద్దిపేట గూగుల్ ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. నియోజకవర్గంలోని యువత యాప్‌ను సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించాలని హరీష్‌రావు ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్సై సుభాష్‌గౌడ్

**మనోహరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**
రోడ్డుభద్రత వారోత్సవాలలోభాగంగా మనోహరాబాద్‌మండలం ముప్పిరెడ్డిపల్లి చౌరస్తాలో గురువారం మనోహరాబాద్ ఎస్సై సుభాష్‌గౌడ్ ద్విచక్రవాహనదారులకు రోడ్డుభద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్‌లున్నారు.

## గురుకుల ప్రవేశాల గడువు పొడిగింపు



గడువు పొడిగించిన కరప్రతాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త:**
కొండపాక బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువును పొడిగించినట్లు సర్పంచి నవీన శ్రీనివాస్, అ పాఠశాల ప్రిన్సిపల్ సవితతో కలసి కరపత్రాన్ని అవిష్కరించి తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ కొండపాక మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జగదేవ్‌పూర్ గురుకుల పాఠశాలలో 2026, 2027 విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి అదేవిధంగా 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తుల గడువును ఈ నెల 21 నుండి 25 వరకు పొడిగించినట్లు ఆమె తెలిపారు. అర్హతగల విద్యార్థులు మీసేవాకేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన నిర్వాహకులకు వైద్యపరీక్షలు



నిర్వాహకులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ జువేరియాబేగం

**నాగల్‌గిద్ద, జనవరి 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరస్‌గుత్తి, ఈరుకుపల్లి సబ్ సెంటర్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంవండే 26మంది నిర్వాహకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జవేరియాబేగం గురువారం వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది రమేష్, సబిత, సురేఖ, స్టాఫ్‌నర్స్, ఎఎన్ఎం, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు ధీటుగా పోటీ

**-జనసేన రాష్ట్ర నేత రాధారం రాజలింగం**



మాట్లాడుతున్న జనసేన నాయకులు రాజలింగం

**సదాశివపేట, జనవరి 22, ప్రభాతవార్త:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడిమెదక్‌జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రధాన రాజకీయ పార్టీలకు ధీటుగా బరిలోకి దిగనుందని రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం స్పష్టంచేశారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం మున్సిలపాలిటీలో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఉగ్గెల్లి ఉదయ్ కుమార్, ఉగ్గెల్లి శృతి, నిరడి రాజుకుమార్, మాచిరెడ్డిపల్లి సందీప్, సూర్య, సంగీతలను రాధారం రాజలింగం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి మునిపల్లి సాకేత్, సురేష్, శ్రీకాంత్, ఉదయ్, శృతి, సంగీత, శ్రీకాంత్, ఈశ్వర్, తేజ, మోహన్, వెంకటేశం, పండు, రాజ్‌కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.